## క్లుప్తంగా

### లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జేష్టమాసం మొదటి శని వారం సందర్భంగా స్వామి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం స్వామివారిని ప్రత్యేక అలం కరణలో ఉంచారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమరి ్పంచుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ పూజారి పెంచలయ్యస్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు.

### నకిలీ విత్తన విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : నకిలీ విత్తన విక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎం పీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్ సందర్భంగా వర్షం రాకతో రైతులు పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు. కొం దరు వ్యాపారులు మార్కెట్‌లో రైతులకు నకిలీ విత్తనాలు, పురుగు నివారణ మందులు విక్రయిస్తున్నారని వివరించారు. దీని వల్ల రైతులు కష్టపడి పండించిన పంటలు పండక పెట్టిన పెట్టుబడి రాక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్త నాలు విక్రయిస్తున్న వ్యాపారుల షాపుల పర్మి షన్ రద్దు చేసి అధికారులు కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు.

### రామోజీరావు మృతి పట్ల రఘురామిరెడ్డి సంతాపం

చాపాడు : మీడియా దిగ్గజం, వ్యాపారవేత్త రామో జీరావు మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థి స్తున్నానని తెలిపారు. రామోజీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


### మొక్కు చెల్లించుకున్న టీడీపీ నాయకులు



ఆలయంలో టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

చాపాడు : మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నిక కావడంతో శనివారం అహోబిలంలోని లక్ష్మీనరసింహస్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రుడు, సారుకోళ్ల వెం కటేష్, వెంకటరమణ, నాగరాజు, నిత్య పూజయ్య, రవితేజ, సుమంత్, సుబ్బరాయుడు, భాస్కర్, దస్తగిరి బాషా, శివ కుమార్, సునీల్, నాగయ్య, నవీన్, అయ్యవా రయ్య, ఓబులేసు, రామలక్ష్మణ్, జాన్‌మోషా పాల్గొన్నారు.

### మండల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి, నాయకులు

చాపాడు : మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి ప్రకటిం చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించడంతో మండలంలోని ఖాదర్‌పల్లె గ్రామ సమీపంలోని అంజనేయస్వామి ఆల యంలో టీడీపీ కార్యకర్త ప్రసాద్ ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సుధాకర్ యాద వ్‌ను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఎన్నికల్లో గెలిపించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో ఆయన నియోజకవ ర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గురివిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు నాయ బ్‌రసూల్, రామ్మోహన్, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్, సాబూన్, జైనుల్లా, షఫీ, రామాంజనేయులు, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

### 18న బర్సీ మహోత్సవం

కమలాపురం : కమలాపురం పెద్ద దర్గాగా వెలు గొందుతున్న దర్గా–ఏ–గఫారియా, జహీ రియా స్వర్గీయ పీఠాధిపతి హాజీ హజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రి బర్సీ మహోత్సవం ఈనెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు దర్గా కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బద్వేలు అంతటా ఫ్యాన్ జోరు



ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో కలిసి డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ (ఫైల్)

- మున్సిపాలిటీతోపాటు ప్రతి మండలంలో వైఎస్సార్‌సీపీదే ఆధిక్యత
- ఎమ్మెల్యేకు 19371 ఓట్లు, ఎంపీకి 28869 ఓట్ల మెజార్టీ

| మండలం | పోలైన ఓట్లు | వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే | కూటమి ఎమ్మెల్యే | మెజార్టీ |
|---|---|---|---|---|
| కలసపాడు | 21092 | 11461 | 8205 | 3256 |
| పోరుమామిళ్ల | 36495 | 18887 | 14576 | 4311 |
| కాశినాయన | 18964 | 10520 | 6984 | 3536 |
| బి.కోడూరు | 13251 | 6879 | 5542 | 1337 |
| బద్వేలు | 14351 | 7211 | 6401 | 810 |
| మున్సిపాలిటీ | 41711 | 19649 | 17853 | 1796 |
| అట్లూరు | 14820 | 8065 | 5865 | 2200 |
| గోపవరం | 11976 | 6699 | 4574 | 2125 |
| మొత్తం | 172660 | 89371 | 70000 | 19371 |

| మండలం | పోలైన ఓట్లు | వైఎస్సార్‌సీపీ ఎంపీ | టీడీపీ ఎంపీ | మెజార్టీ |
|---|---|---|---|---|
| కలసపాడు | 21092 | 11952 | 7154 | 4798 |
| పోరుమామిళ్ల | 36495 | 11012 | 12889 | 6123 |
| కాశినాయన | 18964 | 10983 | 5866 | 5117 |
| బి.కోడూరు | 13251 | 7197 | 4862 | 2335 |
| బద్వేలు | 14351 | 7443 | 5770 | 1673 |
| మున్సిపాలిటీ | 41711 | 19907 | 16327 | 3580 |
| అట్లూరు | 14820 | 8187 | 5414 | 2773 |
| గోపవరం | 11976 | 6530 | 4060 | 2470 |
| మొత్తం | 172660 | 91211 | 62342 | 28869 |

బద్వేలు అర్బన్ : బద్వేలులో వైఎస్సార్‌సీపీ మరోసారి సత్తా చాటుకుంది. ఇటీ వల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు శాసనసభ, కడప పార్లమెంటు నియోజకవర్గ స్థానాల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఆధిక్యత లభించింది. నియోజకవర్గంలోని 272 బూత్‌లలో బల మైన నాయకత్వం, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వ్యూహరచన, వైఎస్ కుటుంబం పై నియోజకవర్గ ప్రజల్లో ఉన్న అభిమానం వంటి అంశాలతో వైఎస్సార్‌సీపీ మరోసారి సత్తా చాటింది.

**ప్రతి మండలంలో ఆధిక్యత**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు మున్సిపాలిటీతోపాటు నియోజ కవర్గంలోని 7 మండలాల్లో వైఎస్సార్‌సీపీకి స్పష్టమైన ఆధిక్యత లభించింది. వైఎస్సార్‌సీపీకి గట్టిపోటీ ఇచ్చి ఉనికిని చాటుకోవాలనుకున్న కూటమి నాయ కుల వ్యూహం ఫలించలేదు. నియోజకవర్గంలో మొత్తం 219290 మంది ఓటర్లు ఉండగా ఎన్నికల్లో 172660 మంది ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ఇందులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధకు 89371 ఓట్లు, కూటమి అభ్యర్థికి 70 వేల ఓట్లు లభించాయి. దీంతో డాక్టర్ సుధకు 19371 ఓట్ల మెజార్టీ లభించింది. అలాగే కడప ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డికి బద్వేలు నియోజకవర్గంలో 91211 ఓట్లు లభించగా టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి 62342 ఓట్లు లభించాయి. దీంతో ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి బద్వేలు నియోజకవర్గం నుంచి 28869 ఓట్ల మెజార్టీ లభించింది.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్



మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం : మైనర్లు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేయడంతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. పట్టణంలో శనివారం సాయంత్రం మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడిన మైనర్లతోపాటు బైక్‌లను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వారి తల్లిదండ్రులను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లు నిండకుండా బైక్‌లు, స్కూటీలను నడపడం ప్రమాదకరమని డీఎస్పీ మురళీధర్ ఈ సందర్భంగా అన్నారు. 18 ఏళ్లు నిం డిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొంది వాహనాలను నడపాలన్నారు. మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లోనూ బైక్‌లు ఇవ్వొద్దని సూచించారు. డ్రైవింగ్ సమయం లో ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు నింది తులవుతారని హెచ్చరించారు. పట్టుబడిన వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానా విధించి పంపించారు.

## ముర్రిపాల బిడ్డకు ముర్రుపాలు



ఎస్.అనంతపురంలో టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి డా.ఓబులేసు

చాపాడు : మురిపాల బిడ్డకు ముర్రుపాలు ఆరోగ్యక రమని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా ధికారి డా.ఓబులేసు అన్నారు. చిన్నారులకు శని, బుధవారాల్లో తప్పనిసరిగా టీకా ఇప్పించాలన్నారు. మండలంలోని ఎస్.అనంతపురం గ్రామంలోని అం గన్‌వాడీ కేంద్రం వద్ద శనివారం చేపట్టిన టీకా కార్య క్రమాన్ని వైద్యాధికారి పరిశీలించారు. ఈ సందర్భం గా ఈయన మాట్లాడుతూ బిడ్డకు ముర్రుపాలు, మొదటి టీకా ఎంతో శ్రేయస్కరమన్నారు. గ్రామం లో పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరిగా వేయాలని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణా ధికారి ఎం.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్లు బాబురెడ్డి, సరస్వతి, ఏఎన్ ఎం సుజాత, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదే క్రమంలో మండలంలోని పల్ల ఓలులో విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనంలో ఆరోగ్య విస్త రణాధికారి రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య రికార్డులను పరిశీలించి, అక్కడ అందే వైద్య సేవలపై ఆరాతీశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు



శాంతి కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న అర్బన్ సీఐ మస్తాన్

మైదుకూరు : శాంతి భద్రతలకు విఘాతం కలిగించ కుండా ప్రతి ఒక్కరూ సఖ్యతతో మెలగాలని మైదు కూరు అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ సూచించారు. శనివారం మండలంలోని వనిపెంటలో శాంతి కమిటీ సమావేశాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మస్తాన్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు అనంతరం గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొనేలా చూడాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత శాంతి కమిటీ సభ్యులదేనని అన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



పిల్లల అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ఎర్రగుంట్ల : ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చదువుతో పాటు అన్ని మౌలిక సదుపాయలు ఉన్నాయని తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని పట్టణ ఎంపీపీ పాఠశాల (మెయిన్) ప్రధానో పాధ్యాయులు సుబ్బిరెడ్డి కోరారు. శనివారం పట్టణం లోని పాఠశాల సమీపంలో ఉన్న కాలనీలలో ఉపాధ్యా యులతో కలసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వ హించారు. పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియం లలో విద్యాబోధన ఉంటుందన్నారు. అర్హాత అనుభవం గల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యా ర్థులకు బోధన జరుగుతుందన్నారు. ఆధునికీకరణ పద్ధతిలో విద్యాబోధన జరుగుతుందని, అలాగే పాఠ శాలలో విద్యార్థులు పుస్తకాలు, యూనిఫాం, షూలు ఉచితంగా అందిస్తామన్నారు.

### ఎస్సీ వర్గీకరణ చేపట్టండి

కలసపాడు : ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన ఎన్డీయే కూటమి, కేంద్రంలో బీజేపీ కూటమి వెం టనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు ఈ.బాలజోజి, వై.ఈశ్వ ర్‌లు అన్నారు. శనివారం మహాజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాం డు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయసమ్మతమైన ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని, దామాషా ప్రకారం మాదిగ లకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు తిరివీధిజ యరామ్, రాయపాటి పావయ్య, ఇన్నయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు పెద్ద గోపవరంలో ఉచిత వైద్యశిబిరం

గోపవరం : మండలంలోని పెద్ద గోపవరంలో శీనయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారు. బద్వేలు పట్టణం లోని బంగారుశీనయ్య హాస్పిటల్ వారి సౌజన్యం తో ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయను న్నారు. శిబిరంలో డాక్టర్ జీ.రాహుల్ వివిధ వ్యాధులకు సంబంధించిన వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉదయం 8 గంటల నుంచి ఈ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ ఉచిత వైద్యశిబి రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేటి నుంచి మహాభారత యజ్ఞం

రామాపురం : మండల కేంద్రంలో ఏటా మహాభా రత యజ్ఞాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా మహా భారత యజ్ఞాన్ని నిర్వహించేందుకు శనివారం మహా భారత యజ్ఞానికి అంకురార్పణ చేశారు. పండ పాండవులు, ద్రౌపదీ మాత, పోతుల రాజు పలు విగ్రహాలు రామాపురంలోని చుట్టుపక్కల గ్రామా ల్లో ఊరేగింపు నిర్వహించారు. మహాభారత యజ్ఞాన్ని 18 రోజుల పాటు నిర్వహిస్తారు. పగటి సమయంలో హరికథను, రాత్రి సమయంలో మహా భారత యజ్ఞాన్ని కళాకారులచే ప్రదర్శిస్తారు. ఈ మహాభారత యజ్ఞానికి ప్రతి ఏడాది విశేష స్పందన లభిస్తోంది. మండల కేంద్రంలోని ఈ మహాభారత యజ్ఞాన్ని ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామ స్థులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మహాభారత యజ్ఞం కమిటీ సభ్యులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి, సర్పంచ్ అయోధ్య పురం నాగభూషన్‌రెడ్డి, సహకార సంఘం అధ్య క్షులు పెద్దిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, సుధాక ర్‌రెడ్డి, ధర్మారెడ్డి, నారాయణ తదితరులు మహాభారత యజ్ఞం ఉత్సవ విగ్రహాల ఊరేగిం పులో పాల్గొన్నారు. ఈ మహాభారత యజ్ఞం జరుగు తున్న రోజులు మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. మహాభా రత యజ్ఞానికి అందరూ సహకరించాలని కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి తెలిపారు.

## చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : చిన్నారులకు క్రమం తప్ప కుండా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాల్సిన అవ సరాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని కడప నగరం నాగరాజుపేట అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత ఆధ్వర్యంలో పాత రిమ్స్ ఏరియాలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డాక్టర్ ప్రశాంత్ వర్ధన్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంటి బిడ్డలకు 13 ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉండడానికి ముందుగానే వ్యాక్సిన్లు వేయడం జరుగుతుందన్నారు. చంటిబి డ్డల తల్లులు నిర్ణీత గడువులోపు వ్యాక్సిన్స్ వేయిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణా వైద్యులు డాక్టర్ శివ, కౌశిక్, నితీశ్, శశి, ఏఎన్ఎం నారాయణమ్మ , ఆశ పద్మ , లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



పులివెందుల రూరల్ : పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. వ్యాపారులు అక్కడే వ్యాపా రాలు కొనసాగిస్తున్నారు. ఏ మాత్రం ఆదమరచినా అంతే సంగతులు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా తక్కువ ఎత్తులో ఉన్నాయి. సంబంధిత విద్యుత్ అధికారులు ప్రమా దకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని అనేకమార్లు పత్రికల్లోనూ, అధి కారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికై నా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## • అంధకారంలో ఇండోర్ స్టేడియం






విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో చీకటి నెలకొన్న దృశ్యం

కడప నగరంలోని వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియం గత రెండు రోజులుగా అంధకారంలో ఉంది. ఇండోర్ స్టేడియంకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం తో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ఇండోర్ స్టేడియం, జిమ్ సెంటర్‌లకు వచ్చే క్రీడాకారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సాయంత్రం వేళ పూర్తి చీకటిగా ఉండటంతో స్టేడియం తెరవకుండా తాళాలు వేసి మూసివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించాలని క్రీడాకారులు కోరుతున్నారు.

– కడప స్పోర్ట్స్

## పెన్నా నదిలో భారీగా నీటి ప్రవాహం



పెన్నానదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

చెన్నూరు : మూడు రోజులుగా వైఎస్సార్, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో చెన్నూరు పెన్నాన దికి భారీగా వరద నీరు చేరుతోంది. కుందూ నదికి భారీగా వరద నీరు చేరడంతో అక్కడి నుంచి పెన్నాకు వరద నీరు తరలివస్తోంది. చెన్నూరు వద్ద కేంద్ర సెం ట్రల్ వాటర్ కమిషన్, ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద కేసీ కెనాల్ అధికారులు నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. శనివారం సాయంత్రానికి పెన్నా నదిలో 5,780 క్యూసెక్కుల నీరు దిగవనున్న సోమశిల ప్రాజె క్టులోకి పరుగులు పెడుతోంది.

# విద్యాదాయినిగా దర్శనమిచ్చిన వాసవిమాత

వేంపల్లె : స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్య క్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో వాసవిమాతకు అభిషేకం, మంత్రపుష్పం, మహా మంగళహారతి తీర్థప్రసాదాలు వినియోగం జరిగిం దన్నారు. అనంతరం ఆలయంలో వాసవిమాతా పల్లకిలో కూర్చొబెట్టి ప్రాకారోత్సవం చేశారన్నారు. మహిళామండలి ఆధ్వర్యంలో వాసవి మాతను విద్యాదాయినిగా అలంకరించారని తెలిపారు. మహిళలు వాసవి అష్టోత్తరాలు పఠించారు. కార్య క్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, శ్రీవాసవి కళ్యాణమండపం అధ్యక్షుడు కామిశెట్టి సతీష్, ఆర్యవైశ్య మహిళా మం డలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవి కల్యాణ మండపం, మహిళా మండలి, ఆపోపా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**శివాలయంలో పూజలు**

కమలాపురం : మండల పరిధిలోని ఎర్రగుడిపా డులో వెలసిన శివాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి వారి విమాన గోపురం, ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవం నిర్వహించి 41 రోజులు పూర్తైంది. దీంతో శనివారం ఆలయంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చ కులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామి వారికి అభిషేకాలు, హోమాలు, నిర్వహిం చారు. ప్రపంచ శాంతి కోసం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు స్వామి వార్లను దర్శిం చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి



ఆలయంలో పూజలందుకుంటున్న విశ్వేశ్వరుడు



హోమాలు, పూజలు చేస్తున్న వేద పండితులు



హాజరైన భక్తులు

### రక్తదాతల జిల్లాగా పేరుతేవాలి

కడప ఎడ్యుకేషన్ : ఆరోగ్యవంతులైన యువత మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా మార్చాలని లైఫ్‌లైన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ షేక్ రబ్బాని, కేఎస్ హిందీ మెమోరియల్ వ్యవస్థాపకులు పర్వతుల్లా అన్నారు. జూన్ 14వ తేదీన రక్తదాతల దినోత్సవం సందర్భంగా కడప ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు అబ్దుల్ రాయల్ కరీముల్లా రూపొందిం చిన కరపత్రాలను లైఫ్‌లైన్ ఆసుపత్రిలో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కరీముల్లా మూడేళ్ల నుంచి రక్తదానంపై ప్రచారం చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయంలో యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు.

### అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

కడప అర్బన్ : ఎవరైనా అల్లర్లు, గొడవలకు పాల్ప డినా, వారికి సహకరిస్తున్నారని తెలిసినా కఠిన చర్యలు వుంటాయని కడప స్పెషల్ బ్రాంచ్ విభాగం డీఎస్పీ ఎన్. సుధాకర్ హెచ్చరించారు. శనివారం కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి సంఘం పెద్దలతో పోలీస్ అధికారులు సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, వివిధ మతాల పెద్దలు తమ వంతుగా కృషి చేయాలనీ డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం లో చిన్నచౌక్ సీఐ పి.నరసింహారెడ్డి ఎస్ఐలు రవికు మార్, సిబ్బంది వున్నారు.